TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 233 | మంగళవారం ఏప్రిల్ 29 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ



2లో

## పాతబస్తీలో ఈడీ సోదాలు

- పాతబస్తీలోని యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ అధికారులు సోదాలు చేశారు.
- భూదాన్ భూముల వ్యవహారంలో ఈ తనిఖీలు చేపట్టారు.




2లో

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

- తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది.



2లో

# నేను సీఎం అయిన రెండో రోజే గుండెపగిలిన కెసిఆర్



- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు.

పేజి 2లో



## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

నల్గొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. "గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు.

మిగతాది 2లో

## కేసీఆరే తెలంగాణకు విలన్‌గా మిగిలిపోతారు: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: తక్కువ సమయంలో ఎక్కువ ప్రజాధనం దోచుకుంది కేసీఆరేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభలో కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.
"ప్రాజెక్టులు, భూముల పేరిట దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలుజేశారు. దూరదృష్టి, ఆలోచన లేకుండా ఇబ్బడిముబ్బడిగా అప్పులు తెచ్చారు. పలాయనం చిత్తగించిన వ్యక్తి.. కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నారు. దొంగ పాస్‌పోర్టులు సృష్టించి విదేశాలకు పంపిన చరిత్ర కేసీఆర్‌ది.

## పహల్గాం ఉగ్రదాడి ఘటన.. పార్లమెంట్ ప్రాంగణంలో కీలక భేటీ



2లో

పహల్గాం ఉగ్రదాడి తో దేశమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ తరుణంలో పలు కీలక భేటీలు జరుగుతున్నాయి. తాజాగా పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు.
ఈరోజు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ భేటీ అయ్యారు.

## ఉగ్రవాదుల లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం: కొనసాగుతున్న వేట..!



మిగతాది 2లో

# విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొనడం.
- పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసినట్టు ప్రకటించడం.
- రైతులను ఇబ్బంది పెట్టకుండా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదని స్పష్టం.
- ప్రతి అధికారి కూడా రైతు కుటుంబాల నుంచే వచ్చినవారని గుర్తు చేయడం.
- రైతుల సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని మంత్రుల సూచన.



మిగతాది 2లో

# సంపాదకీయం

## వేదనాకాశం కింద చెహొవ్ హీరో

ఒక లెక్కలేనితనం తెచ్చే అందంతో చూస్తుంటాయి చెహొవ్ కళ్ళు ఇప్పటికీ, తన ఫోటో ఎవరు చూస్తుంటే వాళ్ళ లోపలికి. తన కథలకు ఆకర్షణీయమైన పేర్లు అనవసరమనీ, ఏడేళ్ళకు మించి వాటికి పాఠకాదరణ ఉండబోదనీ అనుకున్న ఈ రచయిత పేరు నూట నలభై సంవత్సరాలుగా 'కథ'కు పర్యాయనామం అయి కూచుంది. మొదట్లో కేవలం సంపాదన కోసం హాస్యకథలు, ఏకాంక నాటికలూ రాస్తూ వచ్చిన చెహొవ్‌ను అన్న అకాల మరణం రచనకళ పట్ల, జీవితం పట్ల దృక్పథాన్ని మార్చుకునేట్లు చేసింది. అలా ఇరవై ఏడేళ్ళకే మరణ విచారణ, బ్రతుకుచింతన ఆయన కథల విషయం అయింది. అప్పుడు రాసినవే '%ష్ట్రవ ుఎసఒఅశీబం క్షశీతీఎ%', '%ష్ట్రవ ఖఱంం%'.

"మనిషికి తీవ్ర అస్తిత్వ వేదన నుంచి జాగృతి పుడుతుందా లేక తనకు ఆ స్పృహ వచ్చినప్పుడు మానవ అస్తిత్వ వేదన తెలుస్తుందా?" అనే సూక్ష్మ సందిగ్ధతను పదునుగా చెప్పిన కథలు ఈ రెండూ.

The Tedious Storyలో విషయం%-% అరవై పైబడిన ప్రొఫెసర్ నికొలాయ్ స్టెపనొవిచ్‌కు, అతని గార్డియన్షిప్‌లో కూతురిలా పెరిగిన పాతికేళ్ళ కేటీ కి జీవితం పట్ల వచ్చిన నిస్పృహ. అకస్మాత్తుగా శక్తిహీనత, మృత్యుస్పృహ వచ్చిపడ్డాక, స్టెపనొవిచ్, "నాకు ఎటువంటి ప్రఖ్యాతి! వృద్ధాప్యం, రోగాలు, మృత్యువు నాకెట్లా వస్తాయి? అద్దంలో ఆ వంకరనోటి ముఖం నాదేనా! శరీరంలో, మనసులో దౌర్బల్యం, బయట మనుషుల్లో నన్ను అర్థం చేసుకోలేని స్వార్థం! ఏ పని లోనూ అభిరుచి లేదు, భోజనం లోనూ తీవ్రమైన అరుచి. లోకంలో కళాకాంతీ పోయాయి!" అని వాపోతుంటాడు.

తనకు మృత్యువు వస్తోందనా, జీవితేచ్ఛ పోతున్నదనా దుఃఖం? "అరవై రెండేళ్ళ సుదీర్ఘ జీవితాన్ని ఎంత నిరర్థకంగా ఖర్చు చేసుకున్నాను కదా!" అనే జ్ఞానమా? ఇన్నాళ్ళూ తను గొప్పవి అని నమ్మి నెత్తిన పెట్టుకున్న జీవితవిలువలు ఉట్టి డొల్ల అని ఒప్పుకోవడం ఎంత దుర్భరమో, ఇప్పుడు వాటికి విరుద్ధంగా బ్రతకాలనే ప్రయత్నం అంతకన్నా కష్టం. ఇన్నాళ్ళుగా యాంత్రిక జీవనం అనే ఉరితాడును వరమాలనుకుని మెడకు వేసుకుని తిరిగానని తెలుసుకున్న నేరస్థులు చెహొవ్ పాత్రలు. జ్ఞానాన్ని మించిన నేరం, దుఃఖం లేవు.

ఇక, కేటీ విషాదకారణాలు ముసలితనమో, శారీరక అశక్తతో కావు. ఆమె తన నటనావృత్తిలోనూ, ప్రేమలోనూ ఓడిపోయింది. జీవితమంటే నిర్వేదం. తండ్రి వంటి స్టెపనొవిచ్ ముందు, "నేనిప్పుడు ఏం చెయ్యాలి ఈ utter will-lessness (చెప్ప లేనంత నిరాసక్తత) నుంచి బయటపడే దారేది?" అని రోదిస్తూ "ఒక్కమాట చెప్పు, ఈ స్థితినుంచి దారి చూపించే ఒక్కమాట!" అంటుంది. కానీ, అటువంటి సంశయంలోనే కొట్టుకుపోతున్న స్టెపనొవిచ్ దగ్గర దానికి జవాబు లేదు. ఒక తండ్రిలా ఆమె కోసం దుఃఖిస్తూనే, "నిజంగా నాకూ తెలియడం లేదమ్మా" అంటూనే, "నా అంతఃకరణం ఏదో చెప్తున్నది కానీ ఆ విధంగా నడిచే ధైర్యమూ శక్తీ నాకిప్పుడు లేవు. దైవం ఏ శిక్ష వేస్తాడో వెయ్యనీ," అంటాడు. తనను నడిపించిన సూత్రం, సత్యం ఇవీ అని చెప్పగల విద్య ఇన్నాళ్ళ అధ్యాపక అనుభవంలో నేర్చుకోలేదు ఆ ప్రొఫెసర్.

ఇక్కడ చెహొవ్ ఒక యూనివర్సిటీ చదువులనే బోనులో నిలబెట్టలేదు, వరసగా వస్తారు ఆయన ముద్దాయిలు%-% వివిధ సిద్ధాంతకారులు, ప్రభువులు, ప్రవక్తలూ, మనిషి ప్రియ వ్యసనాలైన అంతఃకరణశుద్ధి లేని కళలు, అబద్ధపు అభ్యుదయ సమా జపు కలలు, మోతాదు మించిన సైన్సు, సత్యాన్వేషణ కాని సాహి త్యం… ఇలా అన్నిటికీ మెల్లగా కీళ్ళు ఊడదీసి చల్లగా కూలదోసిన రచనలు చెహొవ్‌వి.

The Kissలో ఒక మిలిటరీ బెటాలియన్ ఒక పల్లెటూరిలో రాత్రికి బస చేయవలసి వస్తుంది. అలసిపోయిన జవాన్లు తొందరగా నిద్రపోదాం అని సిద్ధమవుతుంటే, ఆ ఊళ్ళోని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్, వీళ్ళను విందుకు ఆహ్వానిస్తాడు. "ఖర్మరా బాబూ" అనుకుంటూ వెళ్ళాక తెలుస్తుంది, పిలిచినవాళ్ళు కూడా "ఖర్మరా బాబూ" అనుకుంటూనే మర్యాద కోసం పిలిచారని. వాళ్ళింట్లో ఏదో శుభకార్యం, ఇంటి నిండా స్వజనం. వాళ్ళు ఇబ్బందిని దాస్తూ గౌరవాన్ని నటించగల అను భవజ్ఞులు కాబట్టి వీళ్ళకు చాలా శ్రద్ధగా తిండి, పానీయాలు పోసి, తమ డాన్స్, పియానో పాటల్లో కూడా కలుపుకుంటారు. జవాన్లు ఆ సంపన్నుల భవంతిలో, అప్సరసల వంటి ఆ ఇంటి స్త్రీల మధ్య, తమ ఉక్కిరిబిక్కిరితనాన్ని దాచిపెట్టి హుందాతనాన్ని తెచ్చిపెట్టుకుని తిరుగుతారు, ఒక్క ర్యాబోవిచ్ తప్ప. అతను కాస్త నటన చేసైనా మామూలు మనిషిలాగా కనపడటానికి వీలుకానంత చిన్న మనిషి%-% అందంలో, స్థాయిలో, నాగరీకంలో. దిక్కు తోచక ఆ ఇంట్లో ఉన్న లెక్కలేనన్ని గదులు తిరుగుతూ తిరుగుతూ తోవ మర్చిపోయి, సన్నగా సంగీతం వినపడుతున్న ఒక చీకటి గదిలోకి వచ్చి పడతాడు. ఆ చీకటి గదిలో విరగపూసిన పూలవాసన. గది కిటికీలు తోటలోకి తెరుచుకున్నట్లు ఉన్నాయి. "ఇది కాదు నేను రావలసిన గది" అనుకుంటుండగానే%-% స్త్రీ దుస్తుల రెపరెపలు వినపడటం, పరిగెత్తిన ఆయాసంతో ఆడగొంతు "దొరికావు చివరికి" అనడం, పరిమళాల ఆడచేతులు రెండు తన మెడను చుట్టడమూ, వెచ్చటి చెంప తన చెంపకు ఆనటమూ, చటుక్కున ముద్దు! వెంటనే చిన్న కేక వేసి ఒక్క గెంతులో దూరంగా వెళ్లిపోయింది ఆమె ఎవరో! అతనికి అంత చీకట్లోనూ ఆమె అసహ్యం కనపడింది. ఆ ముద్దు తనది కాదని తెలిసింది. అయినా, ఉద్వేగంతో హృదయం కొట్టుకుంటోంది. పెనవేసుకున్న స్త్రీ చేతులు తన మెడకు ప్రసాదించిన పవిత్రతైలాల అనుభూతి పూతను వదిలించుకునే శక్తి అతనికి లేదు. ఈ మైకంలోనే మన హీరో మిగతా జవాన్లతో కలిసి బస వైపు నడుస్తాడు. సుష్టైన విందు పానీయాల మత్తుతో నడుస్తున్న జవాన్లు "ఎప్పటికైనా ఇలా ఇల్లు సంసారం ఏర్పడకపోతాయా మనలాంటి మామూలు మనుషులకు కూడా" అనుకుంటారు (ఈ మాట బరువు తూచలేము). ఎక్కడో ఒక కోయిల తన గుండెల్లో బలిమినంతా గొంతులోకి తెచ్చుకుని పాడుతున్నది. అంతటా ఆనందమే ఆ రాత్రి.

చెహొవ్ కథల్లో ఒక సుష్టైన విందు, సుందరమైన దృశ్యం, అందమైన స్త్రీ ఉనికి మనిషిలో దాదాపు పునర్జన్మ వంటి ఒక పరివర్తనం తీసుకురావటం తరచూ కనపడుతుంది.

మరుసటిరోజు ఆ మిలిటరీ బెటాలియన్ ఆ ఊరు విడిచి పోతుంది. ఆనాటి నుండి మళ్ళీ తిరిగివెళ్ళే ప్రయాణంలో ఇదే ఊర్లో ఆగటానికి మధ్య నూట మూడు రోజుల పొడవునా ర్యాబోవిచ్‌కు అనుభవమైన అందమైన అవస్థే ఈ కథకు ప్రాణం. ఆరోజు తనకు ప్రేమ దొరికిందనీ, తనదిప్పుడు విరహబాధ అనీ, తన ప్రేమ కథ ఎవరికైనా ఒక మధురభావనగా చెప్పాలనీ కలలూ కోరికలతో సతమతమై పోతుంటాడు ర్యాబోవిచ్. తన అందవికార రూపం, పేదరికం, తక్కువస్థాయి ఉద్యోగం, అన్నిటినీ మర్చిపోయేట్లు చేసింది ఈ అయాచిత అనుభవం. ఆమెను ప్రేయసి చేసింది, ఆరోజు చీకట్లో ఆమె ముఖం కూడా చూడకపోయినా. మిలిటరీ బెటాలియన్ మళ్ళీ ఆ ఊర్లో ఆగినప్పుడు విందుకు ఆహ్వానం అందుతుందనీ, ఈసారైనా ఆమె దర్శనం దొరుకుతుందనీ ఆశ అతన్ని ఈ వసంత కాలమంతా నిలువనివ్వలేదు. కానీ, తీరా ఆ ఊరు చేరేసరికి, ఇప్పుడసలు ఆ ఆసామి ఊర్లోనే లేడు. ఆ భవంతి,

# విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

**ప్రభుత్వం 20 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నదని వెల్లడించడం. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తామని హామీ.**

ఎల్కతుర్తి: పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం." అని అన్నారు.

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం.

ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు.

కేసీఆర్.. సోనియా ఆశీస్సులు తీసుకోలేదా?: కోమటిరెడ్డి

'తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా?' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు.

## ఉగ్రవాదుల లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం: కొనసాగుతున్న వేట..!

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట తీవ్రస్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి.



దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. "ఎలుకా పిల్లి ఆటలా సాగుతోంది.. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉంది" అని ఓ సైనిక అధికారి పత్రికల వద్ద వ్యాఖ్యానించారు.

**వారి లొకేషన్లు ఇలా..**

ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహసీల్ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడించారు.

ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు.

ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది.

ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి.

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం.రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ ఘటన చోటుచేసుకుంది. ఏ1 కోచ్‌లోకి ప్రవేశించిన దుండగులు.. 11 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ ఘటనపై సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాతబస్తీలో ఈడీ సోదాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పాతబస్తీలోని యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. భూదాన్ భూముల వ్యవహారంలో ఈ తనిఖీలు చేపట్టారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఈఐపీఎల్ కంపెనీ భూములు విక్రయించింది. ఈఐపీఎల్ కంపెనీకి సుకూర్ బినామీగా ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తోంది . ఈక్రమంలో సుకూర్, అతడి బంధువు షర్ఫన్, మరో ఇద్దరి ఇళ్లలో సోదాలు జరిపింది. ఇప్పటికే ఈ కేసులో అప్పటి రంగారెడ్డి కలెక్టర్ అమోయ్‌కుమార్, మహేశ్వరం తహసీల్దార్‌ను ఈడీ విచారించింది.

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై ఇవాళ జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు.

## పహల్గాం ఉగ్రదాడి ఘటన.. పార్లమెంట్ ప్రాంగణంలో కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. దీనికిముందు భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు రాజ్‌నాథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ వివరాలను రక్షణమంత్రి నేడు ప్రధానికి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు.

అతిథులను కాపాడటంలో నేనూ విఫలమయ్యా..: జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

ఉగ్రదాడి తర్వాత కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనుక భద్రతా వైఫల్యం ఉందని, దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని విపక్షాలు వ్యాఖ్యానించాయి. దాడి జరిగిన సమయంలో భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడున్నాయి?

# భూభారతి చట్టంతో భూ వివాదాలకు చెల్లుచీటీ

**- సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అవకాశం**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
రైతు ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం రెంజల్, ఎడపల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని




తెలిపారు. ధరణిలో సాదా బైనామాల క్రమబద్దీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూదార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ,



ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాదీ భూముల వివరాలతో కూడిన రికార్డులను కూడా నిర్వహిస్తారని తెలిపారు. భూముల రికార్డులకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉంటే, రైతులు ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భుభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 114 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**మల్లాపూర్ (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## బైక్ పై నుండి జారీ పడి మహిళ మృతి



**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన దండుగుల లస్మవ్వ (44 ) సోమవారం సాయంత్రం కాలనీలో నుండి గ్రామంలోకి బైక్ పై వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మెట్‌పల్లి లోని ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## రోడ్డుపై అరటి పండ్ల బండ్లు కరబూజ బండ్లు పెట్టిన వారికి జరిమానా



**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు నేషనల్ హైవే రోడ్లపై అరటి పండ్ల బండ్లు, కరబూజ బండ్లు రోడ్లపై పెట్టి ప్రజలకు ఇబ్బంది చేస్తున్నందుకు జరిమానా 2000 విధించడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అరటిపండ్ల బండ్లు, కరబూజ బండ్లు జ్యూస్ పాయింట్లు రోడ్లపై ముందుకు వచ్చి బండ్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది చేసినచో మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందని తెలిపినారు. దుకాణంలో ఉండే వస్తువులను బయటపెట్టి ప్రజలకు ఇబ్బంది చేసినచో చర్యలు తీసుకొనబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నాయక్, మహిపాల్, లింబయ్య పాల్గొన్నారు

## అంబర్ పేట సర్కిల్ లో అధికారుల అండతో జోరుగా అక్రమ నిర్మాణం

**- అనుమతులు ఒకలా ఉంటే నిర్మాణాలు మాత్రం మరోలా..?**

**- చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు..?**

**- అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని ఆరోపణలు**

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
అంబర్ పేట సర్కిల్ లోని భాగ్ అంబర్ పేట లో అధికారుల అండతో యాదేచ్ఛగా అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు నుంచి అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతు న్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే



ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**గొల్లపల్లి (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన చలి వేంద్రం ని తహసీల్దార్ వరనధన్ ప్రారంభించారు. వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గొల్లపెల్లి ఎమ్మార్వో వరదన్ అన్నారు. వేసవిలో దాహం తీర్చేందుకు రవీందర్ స్వచ్ఛంద సంస్థ గొల్లపెల్లి నల్లగుట్ట వెల్గటూర్ వేళ్ళు బస్టాండ్ ప్రాంగణం లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మార్వో , పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు



వచ్చిన రవీందర్ స్వచ్ఛంద సంస్థ ను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనవారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడూరి సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చెవులమాద్ది శ్రీనివాస్, అంకం భూమయ్య, పెనాలపు అశోక్, చిర్ల గంగాధర్, వేల్పుల రాజేష్, శ్రీనివాస్,సింహాచలం సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్,గంగాధర్ మధుసూదన్, లక్కకుల వెంకటేష్,సంగేమ్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

**- రెండు వేరువేరు ఘటనల్లో పోలీసుల అదుపులో 8మంది**

**- 17875/- నగదు,8మొబైల్స్ స్వాధీనం**





**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) ఏప్రిల్ 28 :**
రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైతాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై , జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీ నగర్ లో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు దాడి చేసి రెండు ఘటనల్లో 8 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,875 నగదు,8 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో సిసిఎస్ ఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ లు రమేష్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు ఘన నివాళులు

**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 28 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబుల ఆధ్వర్యంలో ఉద్యోగులు జమ్మూ కాశ్మీర్ పహల్గంలో ఉగ్రవాదుల దాడి లో చనిపోయిన భారతీయుల కు కొవ్వొతులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ భారతీయులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో




ఉండాలని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని, ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచైర్మన్ ఎండీ. వకీల్, ఏఓ షాదబ్ హకీమ్, తహసీల్దార్ కిషన్, డిఏసిడిఓ రాజ్ కుమార్, కో చైర్మన్లు చంద్రయ్య, ఏ.శ్రీనివాస్, ఎన్నం రామ్ రెడ్డి, హరి అశోక్ కుమార్, తుంగూరి సురేష్, గంగ నర్సయ్య, రామ్ చంద్రం, మహేష్, కో కన్వీనర్లు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, వేణు, భైరం హరి కిరణ్, నరేందర్, గవర్ధన్, రవీందర్, సంతోష్, ఫైనాన్స్ సెక్రటరీ సాహెద్ బాబు, జాయింట్ సెక్టేటరీలు మహమూద్, రవీందర్, సుగుణకర్,రాజేందర్, రాజేశం, విశ్వనాథం, రవి కుమార్, సంపత్, యాకుబ్, నారాయణ, అరుణ, రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 28 :** నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి భరత లక్ష్మీ సోమవారం ఉదయం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వేసవిలో పట్టెడు అన్నం కన్న గుటికెడు నీళ్లు మంచిదని జిల్లా నలుమూల నుండి కోర్ట్ కు కక్షిదారులు వస్తారని అందుకే జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా చలి వేంద్రం ఏర్పాటు చేసామని అన్నారు. ఇక్కడకు వచ్చే వారు అందరు సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో కుటుంబ కోర్ట్ జడ్జీ అశాలత, రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి గోపి కృష్ణ మేజిస్ట్రేట్ లు కుష్బూ ఉపాధ్యాయ, శ్రీనివాస్ రావు, హరికుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు.జి.పి.అమిదల సుదర్శన్ సీనియర్ జూనియర్ న్యాయ వాదులు కాక్షి దారులు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మూర్ సిద్ధుల గుట్టపై చిరుత పులి సంచారం



**ఆర్మూర్ / నిజామాబాద్ (మన వెలుగు) ఏప్రిల్ 28 :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన సిద్ధుల గుట్టపై చిరుత పులి సంచారం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతుంది. ఆలయ సభ్యులతోపాటు భక్తులకు గత నెల క్రితం గుట్టపై చిరుత సంచరిస్తున్నట్లుగా కనబడిందని కొంతమంది వాపోయారు. తిరిగి సోమవారం మధ్యాహ్నం సమయంలో కొంతమం ది భక్తులు ఆలయానికి వెళ్లిన సమయంలో సిద్ధుల గుట్టపై అటుగా వెళుతున్న చిరుత పులి కనబడడంతో కొంతమంది భక్తులు సెల్ఫోన్లో వీడియో తీశారు.ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఫారెస్ట్ అధికారులకు చిరుత పులి సంచారం పై సమాచారం ఇచ్చినట్లుగా తెలిసింది.గుట్టపైకి భక్తులు వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు సూచిస్తున్నారు.

# మోపాల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 28 :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం మోపాల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ అప్ పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగ నిజామాబాదు సౌత్ రూరల్ సీఐ. సతీష్ కుమార్, మొగ్పాల్ ఎస్ఐ యాదగిరి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన పెద్ద శివనూర్



**95 న్యూస్ మెదక్ జిల్లా చేగుంట మండలం ప్రతినిధి ఏప్రిల్ 28** మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివ నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద శివనూర్ గ్రామంలో పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు ముదం నాగరాజ్ తలారి మహేందర్ అప్పల శ్రీనివాస్ ఎర్ర సిద్ధ రాములు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## సొంత కంపెనీ ఎంప్లాయిస్ కె టోపీ పెట్టిన నందా ఫుడ్స్



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఏప్రిల్ 28 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు.సోమవారం నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ (మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నాయకులు నాగ రాజ్, (సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ) ఎల్లయ్య , బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ మరియు ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## ఖని యువ వ్యాపారికి జాతీయ యూత్ ఐకాన్ అవార్డు

గోదావరిఖనికి చెందిన యువ వ్యాపారి, సాగరిక ఫర్నిచర్ మాల్ సీఈఓ చందా చంద్రకాంత్ కి వెలుగు సామజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి ఉగాది పురస్కారం 2025లో జాతీయ స్థాయి యూత్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని మర్కేండేయ కాలనీలోని హొటల్ ఆదిత్యలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికీ వారు చేస్తున్నా

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





### రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా చూడాలి

### మల్ రెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో సినీనటుడు ఆర్.నారాయణమూర్తి, వక్తలు

**నారాయణపేట జిల్లా ఏప్రిల్ 28,(95 న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని సినీ నటుడు, దర్శక,నిర్మాత ఆర్.నారాయణమూర్తి, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్,భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,ఓయూ పిఎచ్ డి స్కాలర్ నీలకంటి శరత్ చంద్ర లు పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. బడుగు,బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా నాడు బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి,తాను రచించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. హాలో అంబేద్కర్ చూపిన మార్గంలో యువతరం పయనించి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా కళాకారులు ఆటాపాట చేపట్టారు. జై భీమ్ నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.అనంతరం వక్తలు ప్రజలకు అభివాదం చేశారు.అంతకుముందు వక్తలను సభా నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆర్.నారాయణమూర్తి పాటలు పాడుతూ ప్రజలను ఉర్రూతలూగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్,హన్మంత్,చిన్నయ్య, దుబాయ్ కృష్ణ,నిర్వాహకులు వెంకటప్ప,చంద్రప్ప,అధిక సంఖ్యలో గ్రామస్థులు టీచర్ వెంకటప్ప,అద్దాల వెంకటప్ప,కవులు, కళాకారులు,భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి



**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఏప్రిల్ 28,** చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామము చెందిన బుర్కా హర్షవర్ధన్ (17) ఈరోజు వారి కులస్తుల దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్ద చెరువు నందు స్నానాలు చేస్తుండగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు చెరువు లో కాలుజారి నీటిలో మునిగిపోయినాడు,వెంటనే నీటిలో నుండి బయటకు తీయగా అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే నార్సింగి చారి హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ పరీక్షించి మార్గమధ్యంలో నే చనిపోయినాడు అని తెలిపినాడు ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ జి,చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరు

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బెల్టుల ప్రధానం

### బెల్టులు ప్రధానం చేసిన మాస్టర్ బాలరాజ్, మాస్టర్ అహ్మద్ ఖాన్

**(95 న్యూస్)28/ఏప్రిల్/షాద్ నగర్** ప్రతి విద్యార్థినీ విద్యార్థి శారీరకంగా పటిష్టంగా ఉండాలంటే చదువుతోపాటు వ్యాయామ విద్యలు అవసరమని, వ్యాయామం చేయడం ద్వారా శరీరం గట్టిగా తయారవుతుందని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ బాలరాజ్ అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని సత్యనారాయణ స్వామి గుడి ఎదురుగా గల గ్రౌండ్ లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు బెల్టుల ప్రధానంచేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ బాలరాజు, మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న కుంగ్ ఫు విద్యను ప్రదర్శించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు తమ చేతులతో బండలను మరియు పెంకులను పగలగొట్టి



కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమం లో కుంగ్ ఫు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని తమ తమ పిల్లలు ప్రదర్శించిన విద్యను చూసి మాస్టర్స్ ను అభినందనలు తెలిపారు.

## అంబర్ పేట అలీకేఫ్ నుంచి వరంగల్ సభకు కదిలిన గులాబీ దండు

**అంబర్పేట్ ఏప్రిల్ 28(95 న్యూస్)** వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ నుంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సీనియర్ నాయకులు



రామారావు యాదవ్, లింగారావు, నాగనూరి రమేష్, ఎండి నహీం, దేవేందర్, దయాకర్, సురేష్ గౌడ్, నగేష్ ముదిరాజ్, మల్కేష్ యాదవ్ తదితరులతో పాటు 200 మంది బస్సులు, కార్లలో వరంగల్ కు బయలుదేరారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు "జై తెలంగాణ", "జై కేసీఆర్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. కార్లు, బస్సుల్లో శ్రేణులు ఊరేగింపుగా వరంగల్ సభకు వెళ్లారు. మాజీ హెరీం శాఖ మంత్రి మహమూద్ అలీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారం దిశగా, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా

## నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు.లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# బ్రేకప్‌ల వల్ల చాలా విషయాలు నేర్చుకున్నా



ఓ వైపు నటిగా అగ్రతారల సరసన నటిస్తూనే, గాయకురాలిగా సినీప్రియులను ఆకట్టుకుంటున్న కథానాయిక శ్రుతి హాసన్. మరికొద్ది రోజుల్లో 'కూలీ', 'జన నాయగన్' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుందీమె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. "జీవితంలో చాలా మంది లవ్ ఫెయిల్యూర్ అయ్యే ఉంటారు. నాక్కూడా అలాంటి బ్రేకప్‌లు ఉన్నాయి. నా ప్రేమ విషయంలో చాలా మంది ఏవేవో మాట్లాడుతుంటారు. ఇతను ఎన్నో బాయ్‌ఫ్రెండ్? అని అడుగుతుంటారు. వారికి సంబంధించినంత వరకు అది కేవలం ఓ సంఖ్య మాత్రమే. కానీ ఆ బ్రేకప్‌ల వల్ల నేను కోరుకున్న ప్రేమ నాకు దొరకలేదని అనిపించేది. ఆ తర్వాత ఆ విషయం గురించి ఎక్కువ ఆలోచించను. కానీ బ్రేకప్‌ల నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను" అంటూ చెప్పుకొచ్చారు.

## సమంత శుభం ట్రైలర్ విడుదల



హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

## అమెరికాలో కన్నప్ప ప్రచారం

## మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెడెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

## రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజెంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

## రామ్ చిత్రంలో ఉపేంద్ర!



కథానాయకుడు రామ్ పోతినేని.. దర్శకడు పి.మహేశ్ బాబు కలయికలో ఓ చిత్రం రూపొందుతోంది. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈ సినిమాలో ఓ సీనియర్ హీరో పాత్రకు ప్రాధాన్యమున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడా పాత్ర కోసం కన్నడ నటుడు ఉపేంద్రను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ పాత్ర విషయమై ఆయనతో చిత్ర వర్గాలు చర్చలు జరిపాయని.. ఆ పాత్ర నచ్చుడంతో తనూ సానుకూలంగా స్పందించారని తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్ర తొలి గీతాన్ని రామ్ పుట్టినరోజు సందర్భంగా మే 15న విడుదల చేసేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇది రామ్-భాగ్యశ్రీలపై సాగే రొమాంటిక్ డ్యూయెట్‌గా ఉండనుంది. కొత్తదనంతో నిండిన ప్రేమకథతో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఈ ఏడాది చివర్లో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఈ సినిమాకి సంగీతం: వివేక్ - మెర్విన్, ఛాయాగ్రహణం: మధు నీలకందన్.

## బెల్లంకొండ మూవీ కిష్కింధపురి



బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తీసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.